క్లుప్తంగా

విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై సీఎండీకి వినతి

పాల్వంచ: విద్యుత్ సంస్థల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ రిజ్వీకి తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ బీఎంపీఎస్ (జీ445) కార్మిక సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం.శశి కుమార్, జెన్‌కో అధ్యక్షుడు గొర్రె వేణుగోపాల్ శుక్రవారం వినతిపత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా పంపించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 నుంచి డీఏ విడుదల చేయాలని, 1999–2004 మధ్య ఉద్యోగాలు పొందిన వారికి ఈపీఎఫ్‌ను జీపీఎఫ్‌గా మార్చి పెన్షన్ కల్పించాలని, ఎన్‌పీడీసీఎల్‌లో పనిభారం పెరగడంతో ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారని, ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని కోరారు.

ఎంపీగా గెలిచి సత్తా చాటుతాం...



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ నాయక్

ఇల్లెందు: 25 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుంచి టీపీసీసీ సభ్యుడిగా ఎదిగిన తనకు ఈసారి మహబూబాబాద్ ఎంపీ సీటు కేటాయిస్తే గెలిచి సత్తా చాటుతానని డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. శుక్రవారం ఇల్లెందులోని ఐతా ఫంక్షన్ హాల్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజల ఆశీస్సులు పొందేందుకు ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల సహకారంతో పల్లెపల్లెల్లో పర్యటిస్తానన్నారు. వృత్తి రీత్యా డాక్టర్ అయినప్పటికీ ఎక్కువ మందికి సేవ చేయాలని పాతిక ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నట్లు చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీ చైర్మన్‌గా తన సతీమణి ధన్వంతి పని చేసిన కాలంలో పాలన వ్యవహారాలన్నీ దగ్గర ఉండి చూశానని పేర్కొన్నారు. గడిచిన ఎన్నికల్లో ఓ జాతీయ పార్టీ తనకు టికెట్ ఇస్తానన్నా కాంగ్రెస్ పార్టీకి మోసం చేయలేక టికెట్ రాకపోయినా పార్టీ మారలేదన్నారు. పాలకుర్తి సీటు తనకు కేటాయిస్తామని గత ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సూచించారని, పరిస్థితుల ప్రభావం వల్ల టికెట్ దక్కలేదన్నారు. ఈసారి తాను మహబూబాబాద్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో గుగులోతు భీమా నాయక్, తేజావత్ వాసూ నాయక్, ధోని, అజ్మీరా రాంకిషోర్, వాంకుడోతు మంగీలాల్ నాయక్, గుగులోతు మంగీలాల్ నాయక్, రాందాస్, శంకర్, రవీందర్ నాయక్, వెంకటేష్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా వీధి వ్యాపారుల షెడ్లు



షెడ్లను చూపిస్తున్న కామేష్

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.లక్షల నిధులతో చిరు వ్యాపారుల కోసం నిర్మించిన షెడ్లు నిరుపయోగంగా ఉన్నాయని బహుజన్ పార్లమెంట్ జోనల్ ఇన్‌చార్జ్ యెర్రా కామేష్ ఆరోపించారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వాస్పత్రి వద్ద నిరుపయోగంగా ఉన్న షెడ్లను, తాళాలు వేసి ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ పరిధిలో పట్టణ ప్రగతి పేరుతో చేపట్టిన పనులు ప్రజలకు అందకుండా పోయాయన్నారు. కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు, అధికారులకు కమీషన్లకు మాత్రమే ఉపయోగపడ్డయని విమర్శించారు. లక్షల రూపాయలతో రైతు బజార్‌లో అరవై నాలుగు షెడ్లు, ప్రభుత్వాస్పత్రి వద్ద ఇరవై షెడ్లను ఏర్పాటు చేసి సంవత్సరాలు గడుస్తున్నా... ఇంత వరకు వ్యాపారులకు ఎందుకు కేటాయించడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి షెడ్లను వ్యాపారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్‌కు నివాళి



నివాళి అర్పిస్తున్న చిన్నారి ఆద్యారెడ్డి

టేకులపల్లి: శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలు టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా జరిగాయి. జెండా వందనం అయ్యాక పోలీసులందరూ కార్యాలయంలోకి వెళ్లారు. ఈ సమయంలో యాదృచ్ఛికంగా ఎస్‌ఐ రమణారెడ్డి కూతూరు ఆద్యారెడ్డి అంబేద్కర్ చిత్రపటం వద్దకు వచ్చి పూలు చల్లి దండం పెడుతూ కనిపించింది. దీంతో అక్కడున్న వారు పాపను ఎత్తుకని ముద్దాడారు.

గణతంత్రం ఘన కీర్తి



పాల్వంచరూరల్: వైల్డ్‌లైఫ్ డివిజన్ కార్యాలయంలో.. ఎఫ్‌డీఓ కట్టా దామోదర్‌రెడ్డి



సింగరేణి(కొత్తగూడెం): హమాలీ అడ్డాలో జెండా ఆవిష్కరిస్తున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణం, పల్లెల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. వక్తలు జాతీయ ఔన్నత్యాన్ని, దేశభక్తి ఆవశ్యకతను తెలిపారు. రాజ్యాంగ ఆదేశ సూత్రాలకు, విలువలకు కట్టుబడి ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగ సూత్రాలు పౌరులందరికీ సమానమేనన్నారు. దీనిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని చెప్పారు. రాజ్యాంగాన్ని రూపొందించటంలో దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహనీయుల కృషి మరువలేనిదన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందురూరల్: చల్లసముద్రంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంఈఓ శ్రీనివాస్



కొత్తగూడెంటౌన్: రామవరంలో..



రుద్రంపూర్‌లోని ప్రభుత్వ ఐటీఐలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



పాల్వంచరూరల్: జెండా ఆవిష్కరిస్తున్న పాల్వంచ తహసీల్దార్ నాగరాజు



సింగరేణి(కొత్తగూడెం): సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులతో జీఎం, అధికారులు



చుంచుపల్లి: జెడ్పీ కార్యాలయంలో...

చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో



కొత్తగూడెంఅర్బన్: మున్సిపల్ కార్యాలయంలో..



సుజాతనగర్: శ్రీవాణి నికేతన్‌లో...



గ్రామపంచాయతీ కార్యాలయంలో...



జూలూరుపాడు: సొసైటీ కార్యాలయంలో...

జూలూరుపాడు ప్రాథమిక పాఠశాలలో..



భరతమాత, ఝాన్సీరాణి, తెలంగాణ తల్లి, జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



కొత్తగూడెంరూరల్: మాట్లాడుతున్న నాగ సీతారాములు



ఇల్లెందు: సింగరేణి కార్యాలయంలో...



కొత్తగూడెంఅర్బన్: శ్రీచైతన్య పాఠశాలలో..

ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో శ్రీరాగా స్కూల్ విద్యార్థులు



జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో...



మండల పరిషత్ కార్యాలయంలో...



జూలూరుపాడు పోలీస్‌స్టేషన్‌లో..



కవాతు చేస్తున్న జూలూరుపాడు సెయింట్ ఆంటోనియస్ స్కూల్ విద్యార్థులు



పాల్వంచరూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జెండాను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ శంకర్



పెద్దమ్మతల్లి ఆలయ ఈఓ కార్యాలయం వద్ద...



పాల్వంచరూరల్: సీతారామ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కార్యాలయంలో...



చుంచుపల్లి: కొత్తగూడెం సొసైటీ కార్యాలయంలో..



కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో..



ఇల్లెందు: మైనార్టీ గురుకుల పాఠశాలలో..



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



మార్గదర్శిని స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



ఇల్లెందు: మున్సిపల్‌కార్యాలయం వద్ద కమిషనర్ నవీన్, చైర్మన్ దేవీ తదితరులు



టేకులపల్లి పోలీసు స్టేషన్‌లో...

తహసీల్దార్ కార్యాలయంలో..



టేకులపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ..

బోడు పోలీసు స్టేషన్‌లో



ఇల్లెందురూరల్: తహసీల్దార్ కార్యాలయంలో..



ఇల్లెందు: తెలంగాణ తల్లి విగ్రహం వద్ద...

సింగరేణి(కొత్తగూడెం): టీబీజీకేఎస్ కార్యాలయంలో...



ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో..

రుద్రంపూర్ ఏరియాలో...



ఇల్లెందురూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో..

అంగన్‌వాడీ సెంటర్‌కు వస్తువుల వితరణ

జూలూరుపాడు: మండలంలోని మాచినేనిపేట తండా గ్రామ పంచాయతీ పెద్దతండా అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామస్తులు వితరణ చేశారు. అంగన్‌వాడీ టీచర్ బి.లలిత అంగన్‌వాడీ కేంద్రానికి వసతులు, అవసరమైన వస్తువులు సమకూర్చాలని గ్రామస్తులను కోరారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి రూ.15 వేలు విలువ చేసే ఇనుప బీరువా, పిల్లలు కూర్చోవడానికి పట్టాలు, గ్లాసులు, ప్లేట్లు, బిందెలు, కుర్చీలు తదితర వస్తువులను గ్రామస్తులు అందజేశారు. కార్యక్రమంలో దాతలు లకావత్ గిరిబాబు, లకావత్ చిన్నా, మూడ్ చిట్టిబాబు, శ్రీను, రమేష్‌బాబు, గుగులోత్ మిట్టు, మూడ్ భీమా, లకావత్ ఉమాశంకర్, ప్రసాద్, బాలాజీ, రామారావు, శివకృష్ణ, సురేష్, అంగన్‌వాడీ టీచర్లు బి.లలిత, స్రవంతి, ఆయా, పిల్లలు పాల్గొన్నారు.



వస్తువులు అందజేస్తున్న దాతలు

పోలీస్ – ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

- విజయం సాధించిన పోలీసు జట్టు
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా సీఐ ఇంద్రసేనారెడ్డి

టేకులపల్లి: రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో పోలీసు వర్సెస్ ప్రెస్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పోలీసు జట్టు ప్రెస్ జట్టుపై విజయం సాధించింది. నాలుగు వికెట్లు తీసిన సీఐ ఇంద్రసేనారెడ్డికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. పోలీసు జట్టులో సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్‌ఐలు రమణారెడ్డి, రంజిత్, సుధాకర్, కానిస్టేబుల్ పాషా, ప్రెస్ జట్టులో శ్రావణ్, సర్వేష్, దస్రు, కార్తీక్, సందీప్, శేషయ్య, జయంత్, ప్రశాంత్ రాణించారు. కార్యక్రమంలో పోలీసు, ప్రెస్ సభ్యులు నరసింహారావు, రమణ, భాస్కర్, పాషా, శ్రీనివాస్, వినోద్, పాపారావు, రాధాకృష్ణ, గోపి, రాము, నరేష్, సతీష్, బాలు, బోడ మంగీలాల్, ఇస్లావత్ సాయి, దొండ రమేష్, మూడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న దృశ్యం